# స్పందన

★

రచయిత్రి
శ్రీమతి నందివాడ ... గ్నావతి.



ఉదయం నీరెండ ముఖ[illegible]ద పడుతుంటే లేచి కూర్చున్నాను [illegible]గా! ఎదురుగా పిల్లితన పిల్లలకి పాలిస్తూ [illegible]ంది. ఏమిటో ప్రొద్దున్నే పిల్లిని చూశాను. లేవగానే పిల్లిని చూస్తే మంచిది కాదంటారు. కాని ఇంచుమించు తనురోజూ లేస్తూనే పిల్లిని చూస్తూనే ఉన్నాడు, కానీ ఏమీ కీడు జరగలేదు. శ్రీమతి గనుక చూసిందంటే ఆ రోజేదో ప్రళయంసంభవించబోతున్నంతగా ఆందోళన పడిపోతోంది.

"వెధవపిల్లి! మీరు దాన్ని బాగాచనువు చేస్తున్నారు, చూడండి ఇవాళ దాని ముఖం చూసాను ఏమవుతుందో ఏమో" అంటూ తను బాధపడిపోయి, ఎదిటి వారిని కూడా భాధిస్తుంది. ఏమిటో ఈ మనస్తత్వాలు. అన్ని ప్రాణికోటిల్లోనూ అదీ ఒకటేకదా!

అది ఒక రోజు పాలన్నీ త్రాగేసిందన్న కోపంతో, రెండురోజులై అన్నంపెట్టడం మానేసింది శ్రీమతి "పిల్లలతల్లి పాషం ఆకలిగా ఉండి త్రాగిందేమో!" అంటే "ఆఁ, దానికి కూడా పత్యం వండి పెడతాను." అంది రుసరుస లాడుతూ.

పాపం రెండురోజులై ఆకలితో ఉండి మ్యావ్ మ్యావ్ మని అరుస్తూ అక్కడే తిరుగుతోంది, పిల్లల్ని వదిలి వెళ్ళలేక! పిల్లలకి పాలిస్తూ, వాటిని నాకుతున్నప్పుడు, దాని కళ్ళలో తల్లిప్రేమఎంత స్పష్టంగా కనిపిస్తోంది. వాటికి వేట నేర్పాలని కాబోలు దాని తాపత్రయం, దొరికిన ఎలుకను తెచ్చి వాటిమధ్య పడవేసింది. ఎలకను చూడగానే శరీరం ఒక్కసారి జలదరించింది.

అవి ఎలుకను తినాలన్న తాపత్రయంతో తలఒకటి, తోక ఒకటి పట్టుకు లాగుతున్నాయి. తల్లి అదిచూస్తూ దూరంగా కూర్చుంది. సృష్టిలో తల్లిప్రేమ ఎంతటిది? దానికి ఆకలిగా ఉన్నా, పిల్లలకోసం తను తినవలసింది తెచ్చింది. తల్లికళ్ళలో కనబడుతున్న పిల్లల పట్ల వాత్సల్యానికి ముగ్ధుడై చూస్తూ అలాగే కూర్చున్నాను.

ఇంతలో కాకి ఒకటి అక్కడికి వచ్చింది "కావు, కావు" మంటూ. దానికి ఎలుకను చూడగానే, ఆకలిగుర్తొచ్చింది లాగుంది. కావు, కావు, మంటూ దగ్గరికెళ్ళింది. తల్లిమ్యావ్ మని మీదకురాగానే ఎగిరి వెనకువచ్చి, మళ్ళీ అరవడం మొదలు పెట్టింది. ఆ అరపులో తన వారిని పిలిచి ఎలాగైనా, ఆ ఆహారం సంపాదించాలనే తహ తహ ఉంది, ఇన్నాళ్లూ కాకులన్నీ ఒకటే అనుకునే వాణ్ణి, కాని వాటిలో కూడా పార్టీలు ఉన్నాయని ఇపుడే తెలిసింది.

కాకి అరుస్తూనేఉంది. ఒక కాకులగుంపుపైనుంచి పోతూ కనిపించింది. నేను వాటివైపే చూస్తున్నాను. అవి ఈ కాకి పిలుపు అందుకుని

వచ్చాయా? అని కానీ అవి దీనివైపైనా చూడకుండా వెళ్ళిపోతున్నాయి ఎగురుతూ. ఈ కాకి ఇంకా నాలుగు దిక్కులూ కలయ తిరుగుతూ, ఈ మూలకు వెళ్ళి, ఆ మూలకు వెళ్ళి అరుస్తూనే ఉంది. ఆ అరపులో తనవారు రాలేదేమా, అనే ఆత్రత, ఆందోళన ఉన్నాయ్, కానీ మరి ఏ కాకీ రాలేదు.

ఎవరో పిల్లిని అదలించడంతో పెద్ద పారిపోయింది. మళ్ళీ కాకి ఆశగా ఈ కసారి ఈ పిల్లల మధ్యనున్న ఎల ం వచ్చింది అప్పుడే అటగా వచ్చి మతి వాటిని చూసి అదిలించడంతో కాకి నిరాశగాపోయింది. పిల్లుల్ని కఱ్ఱతో తరిమి, వీధి తుడుస్తున్న తోటీవాడిని పిలిచి అక్కడ శుభ్రం చేయించడానికి పూనుకుని నావైపు చూసింది.

"ఏమిటీ! మీరు మేలుకునే ఉండి! ఇంకా చూస్తున్నారా! బాగుంది." "దిక్కుమాలిన పిల్లులు ఎలా పాడుచేశాయో, ఇక్కడ" అంటూ సణగడం ప్రారంభించేసరికి అక్కడ నుండి మౌనంగా బాత్రుంలోకి దూరాను.

బాత్రుంలోకి దూరి, పళ్ళు తోముకుంటున్నా ఇంకా నాకా దృశ్యం కళ్ళ ముందునుండి కదల్లేదు. ఇపుడు వీధి కాలువలో పారవేసిన ఎలుక దేనికి ఆహారమౌతుందో, దేనికి ప్రాప్తమో!

తన ఆకలి మాని పిల్లలకోసం తెచ్చినా, పిల్లలూ తీనలేదు దానికోసం సాధ్యమైనంతగా పోరాడిన కాకికీ అందలేదు. చివరికి దేనికి దక్కుతుందో చెప్పలేము. అందుకే పెద్దలం




## Santhi Diamonds

**Prope : B. K. N. Kannan & B. K. N. Rajaram**

**37, Big Sowrastra Street,**

**TIRUCHIRAPALLI-620008.**

★

మేము అత్యుత్తమమైన ఓర్లీన్ స్టార్ డబుల్ కటింగ్,
సాంతిస్టార్ కమలములు మీ నగలకు అతి ప్రకాశరీన్నిచ్చే తిగా
తయారిస్తున్నాము.

రసాయనిక వజ్రాలను తయారించుటలో
మాదొక ప్రత్యేకత

టారు. "వండుకున్న వంట తీసేవరకూ చెప్పలే మని." పెద్దలంటే జ్ఞాపకం వచ్చింది. స్వార్థం మనిషిలోనే ఉందంటారు. కాని స్వార్థం లేని దేందులోనని? అన్ని ప్రాణుల్లోనూ ఉంది స్వార్థం, కానీ ఒకపాలుమనిషిలో ఎక్కువవుందే మో, అలాగంటేకూడా తాను అంగీకరించదు. ఈ సృష్టిలో బలమయిన ప్రాణి తన కంటే బల హీన మయిన ప్రాణి నుండి తనకి కావలసినది బలవంతగానైనా పొందాలని చూస్తుంది అది సృష్టిధర్మం. అలాగే అన్నిప్రాణుల్లోకీ, మనిషికి బుద్ధి బలం, శారిరక బలం హెచ్చుగా ఉండటం చేత స్వార్థమెక్కువ అనిపించుకుంటుదేమో! ఏమిటో నా కాలోచనలన్నీ ఈరోజు ఇలా పరిగెడ్తున్నాయి అని నాలో నేనే మథన పడుతుండగా –

"ఏమిటీ? ఇంకా ముఖం కడగడ మేనా! బాత్రూంలో నిద్రపోతున్నారా?" అంటూన్న శ్రీమతి గొంతువిని ఆలోచనకి స్వస్తిచెప్పి గది లోకి నడిచాను.

టవలుతీసి ముఖం తుడుచుకుంటూంటే శ్రీమతి వచ్చింది కాఫీ కప్పుతో. కాఫీకప్పులు అందిస్తూ "ఏమండీ ఇవాళ రేషను షాపుంటుందా?" అంది.

"ఏం?"

"ఇవాళవరకే వస్తుంది, పంచదార అందు కని" అంది

"సరేలే, తెస్తాను!" అంటూకాఫీ త్రాగు తున్నాను.

గదిలో ఒకవారగా కూర్చుని రొట్టెలు తింటున్నారు రఘు, ఉమ. వారిదగ్గరకు పాకుతూ వెళ్ళి, అవిలాక్కోవాలనే తాపత్రయం తో వాళ్ళమీద పడుతోంది శాంతి. ఆర్నెల్ల పసిపాప దానికి ఏదో వాళ్ళదగ్గర ఉన్న వస్తువు తాను తీసుకోవాలనీ, తనకి కావాలనే తాపత్రయంలో వాళ్ళు ఎంతవెనకకు లాగు తున్నా ముందుకి ఉరుకుతోంది. ఇయ్యకపోతే ఏడుస్తూ. దాని తాపత్రయం చూస్తుంటే ఇందాకటి కాకిగుర్తొచ్చింది. సరిగ్గా ఇలాంటి ఆరాటయే దాన్లోనూ ఉంది. ముద్దుగా పాపని విసుక్కుంటూ తీస్తోంది శ్రీమతి.

స్నానంచేసి, బట్టలువేసుకుని వచ్చి, "శ్రీ, ఇంట్లో కేమన్నా కావాలా!" అని అడిగేను.

"మరేమీ అక్కర్లేదు, పంచదార మాత్రం మర్చిపోకండి" అంది.

రేషనుషాపు ముందు క్యూ ఉంది. అది వారంకొన్ని షాపుల్లో ఇస్తారు రేషను. ఆరోజు ఆఫీసులకి శెలవు, నెల మొదటివారం కావడం

కె. పి. జి. వారి అపూర్వ కానుక!!

K.P.G BANIANS NO 269052 TRADE MARK K.P.G.KNITTING CO.

* రాజు ఇజిప్షిన్ * టిప్‌టాప్ ప్లైన్,
* గోరా ఇజిప్షిన్ * చిల్డ్రన్
* గోల్డన్ డాలర్ * కె. పి. జి. ఇంటర్‌లాక్

మరియు ఇతర రకాలకు ప్రసిద్ధి చెందిన పేరు

"కె. పి. జి."

: తయారించువారు :

K. P. G. Knitting Co.
4/2, Harvey Road :: TIRUPUR-638601

వల్లకాబోలు కుక్కల్లా హెచ్చుగానే ఉంది. దాటడం కష్టం. ఇంకెక్కడయినా కొండామని ముందుకి నడిచాను.

అక్కడ క్రితం రాత్రి పెళ్ళయినట్లుంది. ఒకయింటి ముందు పందిరి వేసి వుంది. రికార్డులు వేస్తున్నారు. ఇంటికి అవతలగా లైటు స్థంభం దగ్గర విస్తర్లు పార వేసి ఉన్నాయి. వాటికి దగ్గర ఒక ఆడది ఉంది. చిరిగి, మురికిగా ఉన్న బట్టలలో, తైల సంస్కారం లేక పీచు రేగిన జుట్టుతో ఆమె చేయిపట్టుకుని అదేస్థితిలో ఉన్న ఒక పిల్ల, చంకలో ఒక పిల్లాడు ఉన్నాడు. వానిని ప్రక్కకదించి, వంగుకుని ఒక్కొక్క విస్తరే తీస్తోంది, అందులోని పదార్థాలను వారికి పెట్టాలని. అందులోని పదార్థాలు ఏరి వాళ్ళ చేతుల్లో పెడుతోంది. ఇంతలో కుక్కలు రెండు అరుచుకుంటూ విస్తర్లపై కలయపడ్డాయి. వాటిని తోలుతూ తను నిలబడి పిల్లలకి పెడుతోంది. వాళ్ళు తింటూంటే ఆప్యాయంగా వాళ్ళని చూస్తూ. ఆమె కళ్ళలోను సరిగ్గా ఇందాకటి పిల్లి కళ్ళల్లోనూ ఒకటే భావం. అదే తనవారు, ముఖ్యంగా తన కడుపున పుట్టిన పిల్ల తినాలనే భావం. అదే స్వార్థం కానీయండి, మరేది కానీయండి ప్రతీప్రాణిలోను వ్యక్తం అయ్యే ప్రేమ, వాత్సల్యం, ప్రతీ ప్రాణీ ఆకలి, దప్పిక, సుఖ దుఃఖాలు సమాన స్థాయిలోనే అనుభవిస్తాయి. వాటి హృదయం సుఖ దుఃఖాలకి సమంగానే స్పందిస్తుంది, కానీ ఎదుటి ప్రాణిలోని భావాలను గ్రహించగలగటం, వాటిని వ్యక్తం చేసే మహత్తరమైన వరం మాత్రం ఒక్క మానిషినికి మాత్రమే ఉంది. సర్వజీవులలోని రాగ ద్వేషాలను చూడగలిగిన నాడే మానవ జన్మ సార్థకత అనుకుంటూ ముందుకు నడిచాను.






మేము అతినూతనమైన యంత్రసాధనములను అమర్చి అతి సరసమును, అత్యాకర్షణీయముగా, నేత్రానందకరమైన, జంకాళాలు మరియు బెడ్ షీట్లను తయారుచేస్తున్నాము. మహాశయులు మాకు చేయూతనిచ్చి అత్యధికముగా ఆర్డరు ఇవ్వవలెనని కోరుచున్నాము. మీ ఆర్డరును వెంటనే గమనించి సప్లై చేయుము.

(ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే)

**Sivakumar Industrials**

**BHAVANI - 638 301.**

**P. B. No. 38 Tel.: "JAMAKALAM"**

**Phone No.: 265**